**నోట్సు తెచ్చుకోడానికి లావణ్య** ఇంగ్లీషు డిపార్టుమెంట్‌లోకి వెళ్లింది. సాయంత్రం సమయం. కుర్చీలు ఖాళీగా వున్నాయి. ఓ మూల జవాను, యింగ్లీషు ట్యూటర్ ప్రదీప్ మాట్లాడుకుంటున్నారు.

"తిరుగుతూనే వున్నాను సార్! ఎక్కడా దొరకడం లేదు. ఇళ్లకి మా గిరాకీగా వుంది. గాంధీనగర్‌లో ఖాళీ వుందని తెల్సింది. ఇప్పుడు పోయివస్తాను సార్ ఖాళీగావుంటే మీదగ్గరకి వస్తాను." అన్నాడు జవాను.

"తొందరగా చూడు.... హోటల్లో ఏం బాగా లేదు."

ప్రదీప్ ఆ కాలేజీలో ఫ్రెష్‌గా అపాయింటయ్యాడు. హోటల్లో దిగాడు. వారమయినా రూం దొరకలేదు.

లావణ్యని చూసి "ఏం కావాలి?" అనడిగాడు.

లావణ్య నోట్స్ తీసుకుని బయటకి వచ్చింది. గేటుదగ్గర ఆమెకోసం కారు వచ్చి వున్నది.

ఔట్‌హౌస్ ఖాళీగావుందని లావణ్యకి జ్ఞాపకం వచ్చింది. ప్రదీప్‌కి చెబుదామనుకుంది. వదిన్ని అడిగి చెప్పవచ్చనుకుంది.

ఇంటికి రాగానే వదినకోసంచూసింది. అరుంధతి క్లబ్‌కివెళ్ళింది. లావణ్య షవర్ కిందస్నానంచేసి బాల్కనీలో కూర్చుంది. నాయర్ టీ, బిస్కట్లు టీపాయ్ మీదపెట్టి వెళ్ళిపోయాడు. వెన్నెలగా వుందని, బాల్కనీలోని లైటు తీసివేసింది.

లావణ్య కిరవైయేళ్ళు.. అందం లేకపోయినా నగిషీల వల్ల ఆకర్షణగా కనబడుతుంది. ఆ వయసు వరదలాంటిది. రొద పెడుతుంది. డబ్బుంది గనుక కోరిన అలంకారం ధరించగలదు

ఆమెకి తల్లీతండ్రీ లేరు. కాని ఆలోటు తెలియకుండా అన్న, వదిన ఉన్నారు. అరుంధతికిద్దరూ మగపిల్లలే. చదువుల కోసం హాస్టల్స్‌లో వుంటారు. లావణ్యని ఆమె కూతురులాగే చూసుకుంటుంది.

ఇక బుచ్చిరాజు చెప్పకర్లేదు. చెల్లెలు ఆరోప్రాణం. బుచ్చిరాజు బిజినెస్ మాగ్నెట్. రూపాయలు తెచ్చేఎన్నో పరిశ్రమలు అతడి చేతిలో వున్నాయి. చెల్లెలికి ఘనమైన సంబంధంచెయ్యాలని ఆలోచిస్తున్నాడు.

లావణ్య వదినతో చెప్పింది రాత్రి.

"నీ కివ్వాలని వుందా?" అరుంధతి అడిగింది.

లావణ్య తలూపింది.

"అలాగేరమ్మను."

లావణ్య మర్నాడు కాలేజీకి పెందరాళేవెళ్లింది. ప్రదీప్ కోసం చూసింది. అతడింకా రాలేదు. ఫస్ట్ అవర్ అతడిదే. క్లాసు దగ్గర చెప్పడానికి ఆమెకి సిగ్గు. డిపార్ట్‌మెంట్ దగ్గర కాచింది.

ప్రదీప్ రాగానే "నమస్కారం మాస్టారూ! ఇల్లుదొరికిందా. నిన్న మీరు జవానుతో మాట్లాడటం విన్నానులెండి!" అడిగింది.

"లేదండీ"

ఔట్‌హౌస్ విషయం చెప్పింది. "రెండుగదులు. విశాలంగానే వుంటాయి. మీకు సరిపోతుందా?"

"బేష్గ్గా. బ్రహ్మచారినే లెండి."

"సాయంత్రం వస్తారా? వెయిట్ చేస్తా."

"ష్యూర్, థాంక్యూ."

సాయంత్రం ప్రదీప్ అరుంధతితో మాట్లాడి, రాత్రే గృహప్రవేశం చేసాడు.



లావణ్యగద మూడోఅంతస్థులోవుంది. బాల్కనీ నుంచి చూస్తే అవుట్ హవుస్ కనిపిస్తుంది. లావణ్యా ఎనిమిదింటికి లేచి బెడ్ కాఫీ తాగుతోంది. బట్టలు ఆరవేస్తున్న ప్రదీప్ కనిపించాడు. లుంగీ. కట్ బనీనులో వున్నాడు. పచ్చటి బలిష్ఠమైన శరీరం వుదయపుటెండలో మెరుస్తోంది.

ఆమెలో కొన్ని వూహాలు ప్రాలాయి. మెదిలాయి. కదలాయి. పదిహేను రోజులు!.... ఓ నెల గడిచే సరికి వాటికో రూపం వచ్చింది. ఆమె కళ్లకి ప్రదీప్‌ని చూడాలనిపిస్తున్నాయి. కాళ్లు ఔట్ హవుస్ కేసినడుస్తాయి.

తెలియని పాఠాలు చెప్పించుకో డానికి అదో నెపం. కేవలం కుటుంబంకోసం.

పరిచయం పెరిగింది. పాఠాలు వెనక పడ్డాయి.

కూరలు, టిఫెన్లు నాయర్ ద్వారా ప్రదీప్‌కి అందుతున్నాయి. నాన్‌కి టిప్ యిచ్చింది.

ప్రదీప్‌కూడ ఆమెని శిష్యురాలిగా చూడటం మానేశాడు. ప్రియురాలయింది! మీరు—నువ్వయింది.

సినిమాలు, పిక్నిక్‌లు....తో రోజులు క్షణాల్లా పరుగు తీస్తున్నాయి.

రెండు ఆయువ హృదయాల్లో రగిలే సంచలనం 'ప్రేమ' గా ముద్రపడింది. ప్రేమమైకం. ప్రేమేనిజం. ప్రేమకోసం ఒకరికొకరు

అంతా ప్రేమ మయం.

ఆ తీయతీయటి క్షణాలు సొంతం చేసుకోవాలనిపించింది. శాశ్వతం చేసుకోవాలనిపించింది.

ప్రేమకి తుది తీర్పు పెళ్లి.

వాళ్లు ఆ భావనలో వుంటుండగా ....

...న్నాయ ఓ రోజున కోడికూర. స్వీట్లు, సాంబారు క్యారేజీలో పెట్టుకుని వెళుతుండగా, అరుంధతి ఎదురైంది.

"ఎవరికి?" ఆరాతీసింది.

"మాస్టారుగారికి. చిన్నమ్మగారిమ్మన్నారు."

"తీసుకెళ్ళు."

ఇన్నాళ్ళుయిది అరుంధతికితెలియదు. ఇప్పుడు తెల్సింది. కాని లావణ్యనుఅడగ లేదు.

అరుంధతి ఆలోచించ గలదు. ఇద్దరు అపరిచితులమధ్య యిలాఎందుకు జరుగుతోంది: ఏదో యిష్టం వల్ల. అది ఎక్కడికి దారితీయగలదో ఆమెకి తెల్సు. భర్తకి చెప్పింది.

బుచ్చిరాజు యింటి విషయాలేం పట్టించుకోడు. అన్నీ అరుంధతి చూసుకుంటుంది,

"అయితే ఏమంటావ్?" ఏమీ తెలియనట్లు అడిగాడు.

"నన్నడుగుతారేం?" మీ చెల్లెల్ని అడగండి."

బుచ్చిరాజుకి తెలియకకాదు. అప్పటికే లోపల ఆలోచిస్తున్నాడు. ఇది అపశృతిగా తోచింది. లావణ్యపెళ్లి 'ఓరాకుమారునితో' అట్టహాసంగా జరగాలి! ఇలాంటి చవక సంబంధమా? అతడికి మాత్రం రుచించ లేదు.

"లావణ్యని అడిగావా?"

"నేనేం అడగ లేదు."

"నువ్వేం అడక్కు," ఇదంతా ఆ రాస్కెల్ చేస్తున్నాడు.

"మీ చెల్లాయీ జాణే" అరుంధతి నవ్వింది.

"ష. అది చిన్నపిల్ల. పాలు నీళ్ళ






జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా. దానిలో అటువంటి శక్తీ, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికీ, చల్లదనానికీ, దా( )దే సాటి.

రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.




రీటా

నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును

ఇప్పుడు సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది

తెలియవు. ఆ వయసు పరుగెత్తడం నేర్పుతుంది. పడిపోవడం ఆలోచించదు."

ప్రొద్దుటే ప్రదీప్‌ని తన రూంకి రమ్మన్నాడు. వెంటనే వచ్చాడు.

"వెల్ మిస్టర్ ప్రదీప్! టేక్ ది చైర్....కాఫీయా? టీయా....ఏం త్రాగుతారు....

"కాఫీ...

నాయర్‌కి చెప్పాడు పిలిచి.

ప్రదీప్‌కి సంతోషంగా వుంది. లావణ్య తమ ప్రేమ సంగతి చెప్పి వుంటుంది. పెళ్ళిమాటలకి పిలిచాడనుకున్నాడు.

బుచ్చిరాజు అతడి యోగక్షేమం అడిగాడు. కుశల ప్రశ్నలు వేశాడు. కాఫీలు వచ్చాయి యింతలో.

బుచ్చిరాజుది చలిచీమ ధోరణి కుట్టే దాకా తెలియదు. ముఖ్యమైన విషయాలు చాల ప్రశాంతంగా చేస్తాడు.

"ప్రదీప్ మీ జీతం ఎంత?"

"ఎనిమిదివందలు సార్."

"ఊఁ మరి లావణ్య నెలసరి ఖర్చులే అయిదు వేలవుతాయి. ఎలా భరిస్తారు? ఖర్చులు తగ్గిస్తారా ? ఆదాయం పెంచుతారా?"

"ట్యూషన్లు చెబుతా!"

"మరో వెయ్యి. అస్తులేం లేవన్నారు కదా! అయినా చాలదే మరేం చేస్తారు? లావణ్య అడిగితే పెళ్ళయాక మోజు వుండదు గనుక నాలుగు కొడతారా!

"లావణ్యని పువ్వుల్లో పెట్టి చూసుకుంటాను.

''అవిగాలి మాటలు వాస్తవంలో డబ్బు బ్రతుకుని నిర్దేశిస్తుంది. ఈ మోజులు కలకాలం వుండవు. లావణ్య ఆకాశంలో వుంది. నువ్వు నేలమీద వున్నావు. మీ కలయిక అసంభవం నువ్వు ఎదగ లేవు ఆమె దిగలేదు. జీవితం ముళ్ళకంపగా తయారవుతుంది.

బుచ్చిరాజులో ఆవేశం పెరిగింది.

''లావణ్యని ఏదో భ్రమ పరిచావు కాని నన్ను మోసం చెయ్యలేవు. డబ్బు కోసమే లావణ్యని ప్రేమించావు. నీ ఆటలు నా దగ్గరకాదు. 'ఆత్యాశకి పోకు నీవు ఎవరివో తెలుసుకో లావణ్యని మరచి పోవాలి.

ఇక మీదట ఆమెని కలుసుకుంటే, నేనేం చేస్తానో నాకే తెలియదు. ఇవాళే యిల్లు ఖాళీచేసి పోవాలి.

''వినకపోతే.... " లేచి దగ్గరకి వచ్చాడు" యుఆర్ ది లూజర్! సో ప్లీజ్ గెట్ ఔట్"

ప్రదీప్ ఆశలు కూలాయి. భరించలేని అవమానం అంత నీచమైన పరిస్థితి వస్తుందని అతడు వూహించలేదు.

ఇంటికి పోగానే పోరున ఏడుపు వచ్చింది.

ం ం ం

ఔట్‌హౌస్ పనిమనిషి కడుగుతోంది లావణ్య అప్పుడే అక్కడికి వెళ్ళింది. తలుపులన్నీ తెరచి వున్నాయి సామాను లేదు.


"మాస్టారు ఖాళీ చేశారమ్మా! "

తనకి చెప్పక పోవడం ఏమిటి? హఠాత్తుగా ఎందుకు వెళ్ళిపోయినట్లు? రాత్రికూడ వుల్లాసంగా మాట్లాడాడుకదా

లావణ్యకి మనసు పాడయింది. వదిన్ని అడిగింది ఆమె జరిగింది చెప్పక 'నాకు తెలియదమ్మా' అంది.

కాలేజీకి వెళ్ళే దాకా వుద్విగ్నగా






గడిపింది. ఏమీతోచలేదు. మనసంతా ఏదో వెలితి!

ప్రదీప్ కోసం స్టాఫ్ రూం లోకి వెళ్ళింది. ప్రదీప్ టేబిల్ మీద తల పెట్టుకుని పడుకున్నాడు. మరి ఎవరూ లేరు.

"ప్రదీప్ ......... ఏం జరిగింది?

"తట్టిఅడిగింది మౌనం.

"ఎందుకు ఖాళీ చేశారు?"

మాట్లాడ లేదు.

''నువ్వు చెప్పక పోతే ఎలా తెలుస్తుంది ?''

దూరంగా హెడ్ రావడం గమనించి పుస్తకాలు తీసుకుని"డబ్బుమదం మీచేత ఏదయిన చేయించగలదు" అని క్లాసుకి పోయాడు.

లావణ్య క్లాసులోనూ పరధ్యానంగా వుంది. ఏదో జరిగింది. లేకపోతే ప్రదీప్‌కి అంత కోపంరాదు.

తను తెల్సుకోవాలి!

ఇంటర్వెల్‌లో ప్రదీప్ క్యాంటీన్‌కి పోవడంచూసి "మనం బయట త్రాగుదాం కాఫీ" అన్నది దగ్గరకెళ్ళి.

"నేనురాను."

"రావాలి వచ్చితీరాలి .... ప్లీజ్! నలుగురిలో యిక్కడ గొడవ పడటం మంచిదికాదు.

బయటకు వచ్చి ఆటో ఎక్కారు. ఏసి హోటల్ ముందుఆగింది. మూలగా వున్న టేబుల్ దగ్గర కూర్చున్నారు! వెయిటర్ వచ్చాడు. లావణ్య ఆర్డరు ఇచ్చింది.

"నేనేంతినను మీఅన్న తిట్లతోకడుపు నిండింది."

"ఏమన్నాడు?"

ఒకటికి నాలుగు వేసిచెప్పాడు. చివర ఎఫెక్టు కోసం కళ్ళలో నీళ్ళు పెట్టుకున్నాడు. "ఈ పేదవాడ్ని మరచిపో లావణ్యా!"

లోపల అతడి గుండెలు మండుతున్నాయి. బుచ్చిరాజు చేసిన అవమానానికి సెగలు పొగలు వస్తోంది.

"మా అన్న అవమానానికి నేను క్షమార్పణ అడుగుతున్నాను. నేను నీ దాన్ని నామాటనమ్ము నన్నుకాదని అన్నయ్య పెళ్ళి చేయలేడు.

"ఏమో. నీమాట వింటాడని నమ్మకం లేదు."

"చూస్తావుగా" సవాల్ గాఅంది.

"ఆమాటబాలు నాకు వూపిరి వచ్చింది ఆమె చేయితీసి ముద్దుపెట్టుకున్నాడు."

లావణ్యయిక కాలేజికిపోలేదు. యింటికివెళ్ళింది, అరుంధతి పల్కరించినా మాట్లాడ లేదు. తలుపేసుకుని పడుకుంది రాత్రి బుచ్చిరాజు వచ్చి బ్రతిమాలగా తలుపు తీసింది.

"మాస్టార్ని పిలిచి అవమానం చేస్తావా?"

'అన్నం తింటూ మాట్లాడుకుందాం'

"అవసరం లేదు నేను ప్రదీప్ ప్రేమించుకున్నాం అంతే కాదు ఎవరు కాదన్నా పెళ్ళి చేసుకుంటాం! అతడులేని తన్నాని భరించలేను."

విషయం తీవ్రంగా వుంది. తెగేదాకా లాగకూడదు. సున్నితంగా వ్యవహరించాలి అనుకున్నాడు బుచ్చిరాజు.

"అలాగేనమ్మా! నీ యిష్టాన్ని కాదంటానా? నువ్వు సుఖపడేచోటేయిచ్చి చేస్తాను పెళ్ళి" చాలా అనునయంగా చెప్పాడు.

అన్నయ్య తేలికగా ఒప్పుకోవడం ఆశ్చర్యం వేసింది.

ప్రదీప్‌కి మెలకువ వచ్చింది. ఎవరో తలుపు కొడుతున్నారు బయట లైటు వేసి తలుపు తీశాడు. బుచ్చిరాజు గంభీరంగా!

"నీకు ఢిల్లీలో వుద్యోగం రెడీగా వుంటుంది. వెంటనే బయలుదేరు, తెల్లారి యిక్కడ వుండకూడదు.

"బెదిరిస్తున్నారా?" ప్రదీప్ కోపంగా అడిగాడు.

"ఏదయినా అనుకో" బుచ్చిరాజు చప్పట్లు కొట్టాడు కారుల్లోంచి యిద్దరు పహిల్వాన్లు లోపలకి వచ్చారు. "వాళ్ళకి హత్యలు కేవలం ఆటల్లాంటివి ఇప్పటి దాకా తొంభై తొమ్మిది చేశారు. వందో నెంబరు నీది కావాలనివుందా?"

ప్రదీప్ కి భయం వేసింది.

"పులిమీసాలని దువ్వాకురేపుయిక్కడే వుంటే, ఎల్లుండి కాలేజీలో నీ ఫోటోకి దండ. డబ్బుచెయ్యలేనిదిలేదు. లావణ్యని నీలాంటి ఉల్ఫాగాడికీయలేను! బ్రతకాలో చావాలో ఆలోచించుకో!"

బుచ్చిరాజు వాళ్ళతో పోయాడు.

ప్రదీప్‌కి భయంతో నిద్రపట్టలేదు లావణ్యగా పరిచయం పీకలదాకా తెచ్చింది బుచ్చిరాజు అన్నంతా చేసే లాగేవున్నాడు డబ్బు డిఫెన్సు.

స్వతః అతడు ధైర్యస్థుడుకాదు. ఇది కొత్త చోటు ఎలాంటి బలగమూలేదు. సాయమూ లేదు.

రాత్రే సామాను సర్దేశాడు, రెండు రిక్షాల్లో వేసి లారీ బుకింగ్ ఆఫీసులో అప్పగించాడు.

ఓ చవకరకం లాడ్జిలో రూం తీసుకున్నాడు. పడుకున్నా నిద్రపట్టలేదు భయం భయం.

ప్రొద్దుటే లాడ్జి కుర్రాడ్ని లావణ్య కోసం కాలేజికి పంపాడు.

మూడున్నరకి లావణ్య వచ్చింది. ఆమెను పట్టుకుని ఏడ్చేశాడు.

"ఏమిటి పిచ్చి లే..."

"మీ అన్నయ్య నన్ను చంపేస్తాడు. నువ్వు లేకుండా నేను బ్రతకలేను. మనల్ని పెళ్ళి చేసికోనివ్వడు. నిన్ను యిదే ఆఖరిసారి చూడటం.





TARA - CBNPW - 1310 | 83 - TEL

"ఛ. ఛ....అవేంమాటలు. నువ్వు లేకుండా నేనుండగలనా? ఏం చేద్దాం." చెప్పాడు.

"మీ అన్న పగబట్టిన త్రాచు. మన జీవితాల్లో నిప్పులుపోస్తాడు. ఆ అవకాశం మనం యివ్వకూడదు. ఎదురు దెబ్బతీయాలి."

"అలాగే ప్రదీప్!"

ప్రదీప్ లావణ్య ఓ ఖరీదైన హోటల్లో రూం తీసుకున్నారు. ఆమెకోసం కొత్త బట్టలు, స్వీట్లు కొన్నాడు.

ప్రదీప్‌బజారునుంచి వచ్చేసరికి ఆమె స్నానం చేసి వుంది. లవెండర్ వాసన. కొత్త తెల్లచీర కట్టుకుంది. మల్లెలుపెట్టుకుంది.

టేప్‌రికార్డర్ ఆన్‌చేశాడు. శుభవాయిద్యం

ఆమె మెడలో మాంగల్యంకట్టాడు.

"జన్మజన్మలకీ నువ్వే నా భార్యవి కావాలి లావణ్యా!"

"అంతే ప్రదీప్...."

భోజనం చేశారు. తాంబూలం వేసుకున్నారు. అతడి ఒడిలో ఒరిగిపోయింది.

అతల్లా పెనవేసుకు పోయారు. 2 = 1.

పాలు పొంగినయి, మరి పాలుపొంగినాయి. హద్దులు సరిహద్దులు దాటిపోయారు కల-వరించింది.

తెల్లవారబోతుంది.

ఇద్దరు రూం బయటకి వచ్చారు, ఇంకా చీకటిగా వుంది పాల సైకిళ్ళు మాత్రం పోతున్నాయి. గోదావరి బ్రిడ్జి మీదకి వచ్చారు. రైలింగ్ ఎక్కారు.

"మా కెమె లావణ్యా కొత్త లోకంలో కల్సుకుందాం."

లావణ్యముగ్ధ. ప్రేమ కోసమే బ్రతికింది ఈ ప్రేమకే అంతమైంది. ప్రదీప్ లేని బతుకు భరించలేదు. ప్రదీప్‌ని జత చేసుకునే వాతావరణం లేదు. అన్న అడ్డు గోడ. పెళ్ళిని తాను ప్రేమతో కొలుస్తుంది అన్న అంతస్థుతో కొలుస్తాడు ఈ రేఖలు కలియవు.

అందుకే బాట మార్చుకుంది భవితవ్యం మార్చుకుంది. బ్రతుకు ముగించుకుంది

లావణ్య దూకేసింది.

ప్రదీప్ దూక లేదు రైలింగ్ దిగి టౌన్‌లోకి నడిచి పోయాడు. నన్ను చంపుతావురా బుచ్చిరాజూ! నీ చెల్లెలే చచ్చింది నీదబ్బుతో ఆమెను బ్రతికించు నీ పొగరు యిప్పుడు చూపించు నేను నీ కంటే తెలివైన వాడ్ని. నీ వేలితో నీ కన్నే పొడిచాను.

పథకం విజయవంతమైంది. అతడికి సంతోషం కలిగింది లావణ్యని ప్రేమించ లేదతడు. వలవేశాడు డబ్బుకోసం, బుచ్చిరాజు ఎదురయ్యాడు. లావణ్య ద్వారా కక్ష తీర్చుకున్నాడు.

ఆ సాయంత్రం పోస్టులో బుచ్చిరాజుకో వుత్తరం వచ్చింది. అది లావణ్య రాసింది. "అన్నయ్యా..... నువ్వు మా పెళ్ళికి ఒప్పుకోలేదు ప్రదీప్‌ని పంపివేశావు. అందుకే అతడి లేని జీవితం భరించలేక ముగించుకుంటున్నా!"

"ఎంత పనిచేశావమ్మా?" బుచ్చిరాజుకి మతిలేదు.

ఇటు రక్తం పంచుకుని పుట్టినవాడు, అటు ప్రేమించినవాడు సంయుక్తంగా సాధించి కన్నె మనసురంపపుకోత. పిచ్చి గీత చెదిరిన పాలపుంత.

ప్రేమకి ఆమె మరోహారం బలిహారం

